# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- గతంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం
- తన జీవితం ప్రజాసేవకే అంకితం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు



ఎమ్మెల్యే మర్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బిజినేపల్లికి చెందిన బీజేపీ నాయకులు

తెలకపల్లి, నవంబర్ 3 : అభివృద్ధిని చూసి మరోసారి తనను ఆశీర్వదించాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కోరారు. మండలంలోని కార్వంగ, చిన్నముద్దునూర్, జమిస్తాపూర్, నడిగడ్డ, గౌరారం గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గ్రామాల్లో రూపురేఖలు మారాయని తెలిపారు. కేఎల్‌ఐ ద్వారా కృష్ణా జలాలను తరలించి తెలకపల్లి మండలాన్ని సస్యశ్యామలం చేయడం జరిగిందని చెప్పారు. గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం వంటి మౌలిక వసతులను కల్పించడం జరిగిందని చెప్పారు. ఈ నియోజకవర్గ ప్రజలు ఏ చిన్న సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి వాటిని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను చిత్తశుద్ధితో అమలు పర్చడమే కాకుండా ఎంజేఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో రకాల సేవలు అందించడం జరిగిందన్నారు. తన జీవితం ప్రజాసేవకే అంకితం అని పేర్కొన్నారు. పాదయాత్ర సమయంలో కానీ ఇతర సమయాల్లో కానీ తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను దాదాపు పరిష్కరించినట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికే రోల్ మాడల్‌గా నిలిచాయన్నారు. కానీ ప్రజల గురించి వారి సమస్యల గురించి పట్టించుకోని ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి జనాన్ని మాయ చేయడానికి చూస్తున్నారని విమర్శించారు. నిజాయితీగా ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి చేశానని నన్ను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఆయా గ్రామాలకు ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బైకని శ్రీనివాస్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ హన్మంతరావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రైతు బంధు మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు

తాడూరు/బిజినేపల్లి, నవంబర్ 3 : మండలంలోని ఎట్టిదర్పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ నాయకులు కృష్ణప్రసాద్, రఘు, బాలరాజు, కుమార్, మల్లేష్, చంద్రయ్య, వెంకటయ్య, తిరుపతయ్య, సంతు, శేఖర్ ఉన్నారు. బిజినేపల్లి మండలం లట్టుపల్లి, కానాపూర్, అల్లీపూర్ గ్రామాలకు చెందిన బీజేపీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే మర్రి సమక్షంలో శుక్రవారం రాత్రి బీఆర్‌ఎస్‌లో చేరారు.

# కూచకుళ్ల మాటని లబెట్టుకో..

- పదవుల కోసమే కాంగ్రెస్‌లో చేరావు..
- నాగర్‌కర్నూల్‌లో మర్రి జనార్దన్‌రెడ్డి గెలుపు ఖాయం
- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగం జనార్దన్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగం జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి రాజీనామా మాట నిలబెట్టుకోవాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కూచకుళ్ల దొడ్డి దారిన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని, మోసం చేసి టికెట్ సంపాదించారన్నారు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటి చేసే రాజేశ్‌రెడ్డికే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేదని, నాగర్‌కర్నూల్ నియోజకవర్గంపై ఎలాంటి అవగాహన లేని నాయకుడిని ప్రజలు ఎలా ఎన్నుకుంటారని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీగా ఉండి బీఆర్‌ఎస్‌లోకి వెళ్లగా ఈ సారి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీగా ఉండి కాంగ్రెస్ పార్టీలో దామోదర్‌రెడ్డి చేరారన్నారు. పదవుల కోసమే కాంగ్రెస్ పార్టీలోకి చేరారన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో మర్రి జనార్దన్‌రెడ్డి గెలుపు ఖాయమని పేర్కొన్నారు. మీ ఎన్నికల ప్రణాళిక ఏంటో తెలియకుండానే ప్రజల ముందుకు వెళ్తున్నారని, గ్రామగ్రామాల్లో ప్రజలు అడ్డం తిరుగుతున్నారని వివరించారు. అభివృద్ధి చేస్తేనే ప్రజలు ఆధరిస్తారని, మాయమాటలు చెప్తే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు తనవంతుగా కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, బాలగౌడ్, లక్ష్మయ్య, అర్థంరవి ఉన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- కాంగ్రెస్ మోసపూరిత హామీలు నమ్మొద్దు
- వెన్నుపోటుదారులకుగుణ పాఠం చెప్పాలి
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- రేఖ్యాతండాలో ఇంటింటి ప్రచారం



చౌదర్‌పల్లిలో కార్యకర్తలతో మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్, నవంబర్ 3 : ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రేఖ్యాతండాలో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అమలు చేసిన పథకాలతోపాటు మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే తన ధ్యేయమని తెలిపారు. బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాలు, తండాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు ప్రతి ఇంటికీ చేరాయన్నారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించబోతుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, సర్పంచులు హరిచంద్‌నాయక్, లక్ష్మీనర్సింహారెడ్డి, సులోచన, కృష్ణయ్యయాదవ్, భాగ్యమ్మ, కమ్లీబీచ్చానాయక్, ఎంపీటీసీలు గోపాల్, చంద్రమౌళి, రైతుబంధు సమితి అధ్యక్షుడు వీరయ్య, బాలకృష్ణ, నర్సింహ, నాయకులు రంగయ్య, రాములునాయక్, రామచంద్రయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### వెన్నుపోటుదారులకు గుణపాఠం చెప్పాలి

వెల్దండ, నవంబర్ 3 : పదవులు ఇచ్చి గౌరవించిన బీఆర్‌ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడవడం ఎంత వరకు న్యాయమని, వెన్నుపోటు దారులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలో చౌదర్‌పల్లిలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌లో పదవులు పొంది తల్లిపాలు తాగి వెన్నుపోటు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఉన్నంత కాలం ఎవరకీ ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తెలంగాణలో అభివృద్ధి సంక్షేమమే మనకు శ్రీరామరక్ష అని అన్నారు. గోళి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ బీదల పార్టీ అని ప్రతి ఇంటికీ బీఆర్‌ఎస్ ద్వారా పథకాలు అందుతాయన్నారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం చౌదర్‌పల్లికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సర్పంచులు వెంకటేశ్వరావు, అంజయ్య, మైసయ్య, తిరుమల్‌రావు, చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, నిరంజన్, రాము, రంగయ్య, వెంకటయ్య, శంకర్, దేవేందర్, శేఖర్, మల్లయ్య, బాలు, జైపాల్ నాయక్, గోపాల్‌నాయక్, గుత్తి వెంకటయ్యతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



విప్ గువ్వల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

# కారు జోరు తగ్గదు.. స్పీడు ఆగదు

- అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు
- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

అచ్చంపేటటౌన్, నవంబర్ 3 : కారు జోరు తగ్గదు –స్పీడు ఆగదు అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం రాత్రి అచ్చంపేట పట్టణంలో టీచర్స్‌కాలనీలోని తన నివాసంలో 18వ వార్డు నుంచి 9 మంది బీఆర్‌ఎస్ పార్టీలో విప్ గువ్వల బాలరాజు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో అమలు పరిచిన సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలు, నిరుపేదలకు చేరువయ్యాయన్నారు. అదే పంథాలో అందుకే ప్రతి పక్షాలలో ఉన్న నాయకులు, కొత్త ఓటర్లు బీఆర్‌ఎస్ వైపు చూస్తున్నారని గుర్తు చేశారు. అభివృద్ధి జరగాలంటే బీఆర్‌ఎస్‌కి ఓటువేసి అత్యధిక మెజార్టీతో విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ గోపిశెట్టి శివ, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు

ఉప్పునుంతల, నవంబర్ 3 : అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం రాత్రి అచ్చంపేట పట్టణంలో టీచర్స్ కాలనీలోని తన నివాసంలో నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండల పరిధిలోని అయ్యవారిపల్లికి చెందిన 60 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ విప్ గువ్వల సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు

# మన పథకాలు దేశానికేఆ దర్శం

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్, నవంబర్ 3 : తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కదిరేపాడుకు చెందిన 15మంది ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు శుక్రవారం కిష్టాపూర్‌లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గడకు చేరాయని, అవే మన విజయానికి నాంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ వెంకటయ్య నాయుడు, నాయకులు చంద్రశేఖర్‌నాయక్, చంద్రూనాయక్, వీరసాగర్, రామకృష్ణ ఉన్నారు.

### జూపల్లి మాటలకు ఎవరూ మోసపోవద్దు

కొల్లాపూర్, నవంబర్ 3 : మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పిన మాయమాటలకు నమ్మి తాను మోసపోయానని, మరెవ్వరూ ఆయన చెప్పే మాటలకు మోసపోవద్దని కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాష్‌రావు సమక్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్ తిరిగి బీఆర్‌ఎస్‌లోకి చేరారు. కిషన్‌నాయక్‌కు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ భోజ్యానాయక్, రేకులపల్లి సర్పంచ్ లాల్‌సింగ్, మాజీ సర్పంచ్ డాక్యానాయక్, నార్లాపూర్ మాజీ ఎంపీటీసీ నిరంజన్‌నాయక్, ముక్కిడిగుండం సర్పంచ్ దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌యాదవ్ ఉన్నారు

### కొల్లాపూర్‌లో రెండు నామినేషన్లు దాఖలు

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం శుక్రవారం నోటిఫికేసన్ విడుదల చేసింది. దీంతో తొలి రోజున కొల్లాపూర్ అసెంబ్లీ స్థానానికి బీఆర్‌ఎస్, బీజేపీ నుంచి ఇద్దరు అభ్యర్థులు ఒక సెట్ చొప్పున రెండు నామినేషన్ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్‌కు అందజేశారు. బీఆర్‌ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి బీరం విజయ నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి అందజేశారు.